క్లుప్తంగా

చెన్నకేశవునికి శాంతి కల్యాణం



ప్రత్యేక అలంకరణలో ఉభయదేవేరులతో స్వామివారు

మార్కాపురం టౌన్: శ్రీదేవీ భూదేవి సమేతుడైన లక్ష్మిచెన్నకేశవస్వామివారి శాంతి కల్యాణాన్ని శనివారం స్వామివారి మధ్యరంగ మండపంలో అర్చకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉభయ దేవేరులతో కలిసి స్వామి వారిని వివిధరకాల పూలతో, ఆభరణాలతో అలంకరించిన అనంతరం ఉభయదాతలు పట్టువస్త్రాలు సమర్పించగా ప్రధాన అర్చకులు అప్పనాచార్యుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య కల్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. ఈఓ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. రాయలసీమ జిల్లా నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

పింగళి వెంకయ్యకు ఘన నివాళి



పాఠశాలలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

కంభం: జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకొని శనివారం మండలంలోని చిన్నకంభం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. వెంకయ్య జీవిత విశేషాలు, స్వాతంత్రోద్యమంలో ఆయన చేసిన సేవలను ఉపాధ్యాయుడు సురేష్ బాబు విద్యార్థులకు వివరించారు. స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఉండాలని తెలిపారు.

తల్లిపాలు బిడ్డకు అమృతం

మార్కాపురం టౌన్: తల్లిపాలే బిడ్డకు అమృతమని సీడీపీఓ పద్మావతి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ ఈనెల 7వతేదీ వరకూ అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవజాత శిశువుకు తల్లిపాలు ఇవ్వాలని ఆమె చెప్పారు. మదర్ కేర్ పద్ధతులను వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలని చెప్పారు. తల్లిపాలు ఆరునెలల వరకూ ఇవ్వవచ్చని, తల్లిపాలపై అపోహలను తొలగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజరు రవికుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి ఫలితాలు



మాట్లాడుతున్న గయాజ్

పొదిలి: విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ గయాజ్ అన్నారు. శనివారం పొదిలి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎస్కే ఖరీబున్ బీబీ ఆధ్వర్యంలో ప్రణాళిక బద్ధంగా చదవడమెలా అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. విద్యార్థులు ముందస్తు ప్రణాళిక, వివరణ అంశాలను క్షుణ్ణంగా పాటించలన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు రామయ్య, వెంకటేశ్వరరెడ్డి, కోటయ్య, రంగనాయకులు, రమణయ్య, జాఫర్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి అందరం కృషిచేయాలి



జంకెను సన్మానిస్తున్న వెంకటేశ్వరరెడ్డి, నాయకులు

మార్కాపురం: వైఎస్సార్ సీపీలో పదవులు పొందిన నాయకులు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి సూచించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ సెక్రటరీగా నియమితులైన సింగారెడ్డి వెంకటేశ్వరరెడ్డి శనివారం మార్కాపురంలోని జంకె నివాసానికి వెళ్లి సన్మానించారు. ఈ సందర్భముగా జంకె మాట్లాడుతూ పార్టీ అధిష్టానం సూచనలు, సలహాలు పాటిస్తూ గ్రామస్థాయిలో కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తానన్నారు. పదవి వచ్చేందుకు సహకరించిన పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, జంకె వెంకటరెడ్డికి, మార్కాపురం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి అన్నా రాంబాబు, జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి, ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, కాకుమాను రాజశేఖర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఆధార్ సేవలందక ప్రజల ఇక్కట్లు



కందులాపురం సచివాలయం వద్ద ఆధార్ సేవల కోసం వచ్చిన ప్రజలు (ఫైల్)

కంభం: సచివాలయాల్లో గత నెల రోజులుగా ఆధార్ సేవలు నిలిచిపోవడంతో విద్యార్థులు, ప్రజలు కార్డుల్లో మార్పులు చేర్పుల కోసం ఇబ్బందులు పడుతున్నారు. గత నెలలో సచివాలయ ఉద్యోగుల బదిలీలు జరిగిన నేపథ్యంలో ఆధార్ సర్వీసులు నిర్వహించే డిజిటల్ అసిస్టెంట్‌లు వారి స్థానాల నుంచి బదిలీ అయి మరో ప్రాంతానికి వెళ్లారు. కొత్తగా చేరిన స్థానాల్లో చేరిన వారికి తిరిగి కొత్త లాగిన్స్ ఇవ్వాల్సి ఉండగా వారికి ఇంకా అవి అందలేదని తెలుస్తుంది. గతంలో ఆధార్ సర్వీసులు అందుతున్న కొన్ని సచివాలయాల్లో ప్రస్తుతం సర్వీసులు అందించడానికి ఆథారిటీ లేని వారిని వేయడంతో అక్కడ వారు సర్వీసులు ఇవ్వలేని పరిస్థితి. గతంలో పోస్టాఫీసుల్లో, బ్యాంకుల్లో ఆధార్ సర్వీసులు అందించే వారు. సచివాలాయాల్లో సేవలు ప్రారంభం కాక, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో అందుతున్న సేవలు అందక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సచివాలయాల్లో సర్వీసులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు



రేగడపల్లిలో దర్శనమిస్తున్న శ్రీవారు

కొనకనమిట్ల: శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రసిద్ధ క్షేత్రం వెలుగొండ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. ఆలయ అర్చకులు సింహాద్రిచార్యులు శ్రీలక్ష్మీ అలివేలుమంగా వెలుగొండ వెంకటేశ్వర స్వామి వార్లను పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మండలంలోని వాగుమడుగు పంచాయతీ రేగడపల్లి గ్రామం వెంకటేశ్వరస్వామి ఆలయంలో వెంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు అర్చనలు, అభిషేకాలు విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకలు విజయకాంత్‌శర్మ భూదేవి, శ్రీదేవి సమేత వెంకటేశ్వరస్వామి వార్లను పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. కొనకనమిట్ల రామదూత క్షేత్రంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు.

ఎఫ్‌ఆర్‌ఎస్ పనిచేయడం లేదని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బేస్తవారిపేట: అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇచ్చిన ఫోన్లు పోషణ ట్రాకర్, బాలసంజీవని యాప్‌లలో ఆన్‌లైన్ చేసేందుకు నెట్‌వర్క్, సర్వర్ డౌన్‌తో పనిచేయడం లేదని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షురాలు ఏ సరళాదేవి అన్నారు. శనివారం స్థానిక సీడీపీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. హాజరు, లబ్ధిదారులకు రేషన్ పంపిణీ రికార్డుల్లో నమోదు చేస్తామని తెలిపారు. ఎఫ్‌ఆర్‌ఎస్ రద్దు చేయాలని, కొత్తగా వచ్చిన మాతృ వందనం పథకం అమలు చేయలేమన్నారు. ఆగష్టు నాల్గోవ తేదీన సీడీపీఓ కార్యాలయంలో ఫోన్లను తిరిగి ఇస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జోసఫ్, నియోజకవర్గ రైతు సంఘం కన్వీనర్ ధాకాల పుల్లయ్య, ఏఐటీయూసీ నాయకులు ఎ మాధవి పాల్గొన్నారు.

పీఎం కిసాన్‌తో రైతులకు చేయూత



కుంచేపల్లిలో మాట్లాడుతున్న వీఏఓ

గిద్దలూరు రూరల్: పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ అధికారులు శనివారం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు వ్యవసాయ ఖర్చుల నిమిత్తం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద సంవత్సరానికి మూడు దఫాలుగా రూ.20 వేలు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, జెడ్పీటీసీ బుడత మధు, ఏఎంసి చైర్మన్ బైలడుగు బాలయ్యాయాదవ్, వ్యవసాయశాఖ ఏఓ విజయభాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: రైతులకు పంట పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం ద్వారా ఒక్కో రైతుకు రూ.. 2 వేలు,రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ. 5 వేలు రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేసిందని వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ప్రస్తుతం పీఎం కిసాన్ నాలుగో విడతగా కేంద్ర పభుత్వం సాయం అందించారన్నారు. మండలంలో మొత్తం 8363 మంది రైతులు ఉండగా రూ. 5.85 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద 8363 మంది రైతులకు రెండు వేలు చొప్పన రూ..1,67 కోట్లు జమ చేసిందన్నారు.

మొక్కలు బతికితేనే మనకు ఆక్సిజన్



మొక్కలు నాటుతున్న రేంజ్ ఆఫీసర్ ఆనందరావు

కొమరోలు: సంపూర్ణమైన ఆక్సిజన్ అందాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించాలని ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ ఆనందరావు తెలిపారు. మండలంలోని కసినేపల్లి ఎంపీపీ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా శనివారం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ ఆనందరావు, అటవీశాఖ అధికారులు, ఉపాధ్యాయులు మొక్కలను నాటారు. అనంతరం ఆనందరావు మాట్లాడుతూ మొక్కలను సంరక్షించడం ద్వారా ఆరోగ్య పరిరక్షణ జరుగుతుందని, ఆహ్లాదకరమైన వాతావరణం పొందవచ్చని తెలిపారు. ప్రతి ఇంటి వద్ద విద్యార్థులు మొక్కలను నాటాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఫారెస్టు బీట్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌శర్మ, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

మార్కాపురం: పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గంలోని మార్కాపురం, తర్లుపాడు మండల పార్టీ కమిటీలను నియమించినట్లు కేంద్ర కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది.

మార్కాపురం మండలం..

వైఎస్సార్ సీపీ మార్కాపురం మండల ఉపాధ్యక్షుడిగా షేక్ మహమ్మద్ రఫీ, వై బాలిరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఏరువ శ్రీనివాసరెడ్డి, బూదాల ఏసురత్నం, ఏ వెంకటేశ్వర్లు, దూదేకుల ఖాశింవలి, కార్యదర్శులుగా సీహెచ్ పెద్దిరాజు, తుమ్మ రామిరెడ్డి, సీహెచ్ శేషయ్య, ఎం రాజేష్, దండా వెంకటేశ్వరరెడ్డి, ఈసీ మెంబర్లుగా బీ విశ్వనాథరానా, కందుల శ్రీనివాసరెడ్డి, పిన్నిక పెద్దిరాజు, గాయం కాశిరెడ్డి, ఇమ్మడి శ్రీరాములు, చల్లా శ్రీనివాసరెడ్డి, మన్నెం సుబ్బారావు, ఎన్ సుధాకర్‌రెడ్డి, డి సుబ్బారెడ్డి, నంద్యాల చిన్నవీరయ్య, గుంజె గురవయ్య, గుంటక వెంకటరెడ్డి, ఏరువ వెంకటేశ్వరరెడ్డి, మాలపాటి శ్రీనివాసరెడ్డి, జమ్ముళ్లమూడి రమేష్, బట్టగిరి శివారెడ్డి, డి సుబ్బారావు, ఎల్ శ్రీను, పొందుగుల కొండారెడ్డి, షేక్ నాసర్, భీమిశెట్టి కాశీ, టి గురవయ్య, బత్తుల శ్రీను, తమ్మిశెట్టి ఏడుకొండలు, ఎం పెద్దసుబ్బయ్య, బత్తుల ఆవులయ్యను నియమించారు.

తర్లుపాడు మండలం..

పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా తాడికొండ ఆంజనేయులు, పోటు గురవయ్య, జనరల్ సెక్రటరీలుగా ఎం వెంకటరెడ్డి, పి శ్రీనివాసులు, ఉడుముల వెంకటరెడ్డి, లింగాల శ్రీనివాసులు, కార్యదర్శులుగా ఎం కొండారెడ్డి, సిహెచ్ శివకృష్ణారెడ్డి, వన్నెబోయిన చిన్నాంజనేయులు, వేల్పుల సుబ్బరామిరెడ్డి, జమ్ముళ్లమూడి గురవయ్య, ఈసి మెంబర్లుగా పి మహేశ్వరరెడ్డి, గుమ్మా రమేష్, ఈ ఏడుకొండలు, వేముల విజయభాస్కర్‌రెడ్డి, జి రమేష్, వేశపోగు అనిల్, పఠాన్ ఖాశింవలి, కొమ్ము కిరణ్ కుమార్, గొలమారి శ్రీనివాసరెడ్డి, గొలమారి గాలిరెడ్డి, పి లక్ష్మయ్య, కే సాల్మన్, ఏ ఓబయ్య, టి సుబ్బయ్య, బచ్చలకూరి మట్టయ్య, బండి వెంకటేశ్వరరెడ్డి, కె వెంకటేశ్వరరెడ్డి, బైరెడ్డి వెంకటరెడ్డి, ఎస్‌కె మౌలాలి (జిలావర్), శీలం అల్లూరెడ్డి, వెన్న భాస్కర్‌రెడ్డి, పఠాన్ నవాజ్‌ఖాన్, ఆర్ నడిపి కాశయ్య, వనపర్తి అంకయ్యలను నియమించారు.

ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం



డ్రైవర్ డోర్‌నుంచి బయటకు వస్తున్న ప్రయాణికులు

మార్కాపురం టౌన్:

మార్కాపురం నుంచి ఒంగోలుకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు శనివారం సాయంత్రం చెరువుకట్టపై ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనదారులను తప్పించబోయి చెరువుకట్ట మీద నుంచి పొలాల్లోకి ఒరిగింది. అయితే డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ప్రయాణికులకు ఎవరికీ గాయాలు కాలేదు. ఎదురుగా వస్తున్న బైకులను తప్పించబోయి ఈ ఘటన జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ సమయంలో బస్సులో సుమారు 40 మందికిపైగా ప్రయాణికులు ఉన్నారు. దీంతో కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి అవసరం



మాట్లాడుతున్న ఎంఈవో నరసింహారావు

కొనకనమిట్ల: విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంఈఓ–2 బీ నరసింహారావు ఉపాధ్యాయులకు తెలిపారు. కొనకనమిట్లలోని మండల విద్యావనరుల కేంద్రంలో మండల అకడమిక్ ఫోరం సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ మండల విద్యావ్యవస్థలో ఎంఏఎఫ్ ఆధ్వర్యంలోని కమిటీ పాఠశాలలను సందర్శిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జరిగే విద్యా సంబంధమైన కార్యక్రమాలను, గుణాత్మక విద్య, టీచర్ హ్యాండ్ బుక్, విద్యాశక్తి పథకం, సబ్జెక్టుల నైపుణ్యతను పరిశీలిస్తారని తెలిపారు. సమావేశంలో గొట్లగట్టు, కేకేమిట్ల హెచ్‌ఎంలు ఆదినారాయణ, ఉదయ్‌కుమార్, టీమ్ సభ్యుడు మండ్లా రామాంజనేయులు, గీత, మురళీ, బుర్రి శ్రీనివాసులు, కె వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, తిరుపతయ్య, రమేష్‌రెడ్డి, మురళి, సీఆర్‌పిలు పాల్గొన్నారు.